ఎప్పుడూ రద్దీగా ఉంటే విశాఖ రైల్వే స్టేషన్ రైళ్ల రద్దుతో వెలవెల

శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వే స్టేషన్‌లో వేచి ఉన్న ప్రయాణికులు

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం తాళ్లపేటలో తడిచిపోయిన మొక్కజొన్న కండెలు

ఏడుగురు బెట్టింగ్ రాయుళ్లు అరెస్టు

రూ.10 లక్షల నగదు, కారు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు సిటీ ప్రతినిధి

ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఏడుగురిని బుధవారం మంగళగిరిలో అరెస్టు చేసినట్లు గుంటూరు అర్బన్ ఎస్‌పి సిహెచ్.విజయరావు తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో గురువారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై పలువురు జూదర్లు బెట్టింగులకు పాల్పడుతున్నారని పోలీసులకు సమాచారం అందడంతో బుధవారం మంగళగిరి ఆటోనగర్‌లోని సహారా హోటల్‌పై దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. వీరిలో తాడేపల్లి మండలం పెనుమాకకు చెందిన బొప్పన వెంకటేశ్వరరావు, కుర్రే విజయ్‌భాస్కర్, మంగళగిరి మండలం చినకాకానికి చెందిన గడ్డిపాటి మాధవరావు, బొర్రా శ్రీనివాసరావు, పొన్నెకంటి శ్రీనివాసరావు, ఉంగుటూరు మండలం నందమూరుకు చెందిన వెలగపూడి సాంబశివరావు, నర్సరావుపేట మండలం రెడ్డిపాలేనికి చెందిన పులివర్తి శశిధర్ ఉన్నారు. వారి వద్ద నుండి వోక్స్ వ్యాగన్ కారు, రెండు ద్విచక్ర వాహనాలతోపాటు రూ.50 వేల ఖాళీ స్టాంప్ పేపర్లు, ఏడు సెల్ ఫోన్లు, రూ.10,15,660 స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలో ఉత్తర మండల డిఎస్‌పి రామకృష్ణ, మంగళగిరి పట్టణ సిఐ బి.భార్గవ్, ఎస్‌ఐ ఇ.నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

బెట్టింగ్‌రాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

అధికార లాంఛనాలతో ఎస్‌పివైరెడ్డి అంత్యక్రియలు

వేలాదిగా తరలివచ్చిన అభిమానులు

ప్రజాశక్తి - నంద్యాల

కర్నూలు జిల్లా నంద్యాల ఎంపి ఎస్‌పివైరెడ్డి అంత్యక్రియలు గురువారం అధికార లాంఛనాలతో నిర్వహించారు. ముందుగా ఆయన భౌతికకాయంపై పోలీసులు జాతీయ జెండా ఉంచి కొద్దిసేపు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. అనంతరం గాలిలోకి 7 రౌండ్లు కాల్పులు జరిపి గౌరవవందనం చేశారు. ఎస్‌పివైరెడ్డి ఇంటి ఆవరణంలోని తల్లి సన్నపనేని వీరమ్మ సమాధి పక్కనే ఎస్‌పివైరెడ్డి భౌతికకాయాన్ని ఖననం చేశారు. కడసారి చూపు కోసం నంద్యాల డివిజన్ పరిధిలోని రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజలు, నంది పరిశ్రమల సిబ్బంది వేలాదిగా తరలివచ్చారు. కర్నూలు ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల వైసిపి అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, టిడిపి, జనసేన, పలు ప్రజాసంఘాల నాయకులు ఎంపి ఎస్‌పివైరెడ్డికి కడసారి వీడ్కోలు పలికారు. అంత్యక్రియల కార్యక్రమాన్ని ఆయన అల్లుళ్లు సజ్జల శ్రీధర్‌రెడ్డి, సురేష్, కూతుర్లు సజ్జల సుజల, అరవిందరాణి, మేనళ్లులు మలికిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సోదరి కళావతమ్మ, ఆమె కుమారులు చిన్న బుజ్జి, పెద్దబుజ్జిలతో ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎస్‌పివైరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

ఎపి పిజిఇ సెట్ పరీక్షలు ప్రారంభం

కోడ్‌ను ఎంపిక చేసిన ఎయు విసి

ప్రజాశక్తి- ఎంవిపికాలనీ, విశాఖ

రాష్ట్ర వ్యాప్తంగా పీజీ ఇంజినీరింగ్, ఫార్మశీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎపిపిజిఇ సెట్ 2019 ప్రవేశ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ఎయు వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో పరీక్షల సెట్‌కోడ్‌ను విసి నాగేశ్వరరావు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పరీక్షకు 26758 విద్యార్థులు దరఖాస్తు చేశారని, రాష్ట్రవ్యాప్తంగానూ, హైదరాబాదులోనూ మొత్తం 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఫార్మశీ కోర్సుకు అత్యధికంగా 5868, మెకానికల్‌కు 4111, సివిల్ ఇంజినీరింగ్‌కు 5805, కంప్యూటర్ సైన్స్‌కు 3348, ఇసిఇకి 4271, ఎలక్ట్రికల్‌కు 2868, జియో ఇంజనీరింగ్‌కు 58, బయో టెక్నాలజీకి 82, మెటలర్జీకి 53, కెమికల్‌కు 119, ఇనుస్ట్రుమెంటే షన్‌కు 78, నానో టెక్నాలజీకి 44, ఫుడ్ టెక్నాలజీకి 117 దరఖాస్తులు వచ్చాయ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫార్మశీలో 5495, ఎంటెక్‌లో 22021 సీట్లు ఉన్నాయన్నారు. వరుసగా ఎయు మూడో పర్యాయం ఎపిపిజిఇసెట్‌ను నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 4వ తేదీ వరకూ పరీక్షలు జరుగుతాయని, 9న ఫలితాలు విడుదల చేస్తామని, 14న ర్యాంకు కార్డులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిపిజిఇసెట్ కన్వీనర్ ఆచార్య పిఎస్ అవధాని, రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాదరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మశీ సెట్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న ఎయు విసి నాగేశ్వరరావు

ఆంధ్రపై కక్షగట్టిన మోడీ

ముఖ్యమంత్రి లేఖకు స్పందించని ఇసి : కళా

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

ఆంధ్రప్రదేశ్‌పై మోడీ కక్షగట్టి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల సంఘాన్ని వారి చెప్పు చేతల్లో ఉంచుకుని వివక్షతతో కూడిన పాలన సాగిస్తున్నారని రాష్ట్ర మంత్రి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కిమిడి కళావెంకటరావు ఆరోపించారు. గురువారం టిడిపి శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫొని తుపాను సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు పరిపాలనా సౌలభ్యం కోసం ఎలక్షన్ కోడ్‌ను సడలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాశారని, కానీ ఒడిశాలో నాలుగు జిల్లాలకు సడలింపు ఇచ్చారని, ఎన్నికలు ముగిసిన ఆంధ్ర ప్రాంతంలో మాత్రం సడలింపు ఇవ్వకుండా ఎలక్షన్ కమిషన్ వివక్షత చూపుతోందన్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని టిడిపి కార్యకర్తలు సహాయక చర్యల్లో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి, జలవనరుల శాఖ డైరక్టర్ మొదలవలస రమేష్, లీడ్‌క్యాప్ డైరెక్టరు ఎస్‌వి.రమణ పాల్గొన్నారు.

స్వదేశీ రైతులా! విదేశీ కంపెనీలా!

గుజరాత్ అన్నదాతలపై కేసులు ఎత్తివేయాలి

ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం సిటీ

స్వదేశీ రైతులు కావాలా? విదేశీ కంపెనీలు కావాలా? అన్నది పార్టీలు తేల్చుకోవాలనీ, గుజరాత్ బంగాళదుంప రైతులు తమకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ పెప్సీ కంపెనీ వేసిన కేసును ఎత్తివేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పెద్దిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెప్సీ కంపెనీ లీజును రద్దు చేయాలన్నారు. దేశ సౌర్వభౌమత్వంపైన ఈ కేసు విస్తృతమైన ప్రభావం చూపుతుందన్నారు. రైతుల పక్షాన రాజకీయ పార్టీలు స్పందించాలన్నారు. భారతదేశంలో పండిస్తున్న పంటల మీద విదేశీ కంపెనీలకు పెటెంట్ హక్కులు కల్పించడం పట్ల బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మౌనంగా ఉండడం సరైంది కాదన్నారు. స్వదేశీ రైతులు కావాలా, విదేశీ కంపెనీలు కావాలన్నది పార్టీలు తేల్చుకోవాలన్నారు. మొన్న పంజాబ్ రైతులు, నేడు గుజరాత్ రైతులు, రేపు ఆంధ్రప్రదేశ్ రైతులు బలవుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘాలు, మేధావులు, రైతు పక్షాన నిలబడే వారందరూ ఐక్యమత్యంగా పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - క్యాంపస్(తిరుమల) : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కాలేజీలో డ్యుయల్ డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న హర్షవర్ధన్ బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలలోకి వెళితే... నెల్లూరు జిల్లాకు చెందిన హర్షవర్ధన్ కుటుంబ కారణాల రీత్యా రాత్రి పది గంటల ప్రాంతంలో పద్మావతి డిగ్రీ, పీజీ కాలేజీ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం మధ్యాహ్నం నుండి హర్షవర్ధన్ కనిపించలేదని స్నేహితులు విస్తృతంగా గాలించారు. మిత్రులు ఊహించని విధంగా అతడి బాడీని బ్లూకోట్ పోలీసులు గుర్తించారు.

ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ - నోటీఫికేషన్
నిట్ నం: ఇ-01/సిఇ/సివిల్/హైడెల్/జిఎస్/సి&ఐ/ఎస్ఇ/సి&ఐ/ఎపిజెన్‌కో/2019-20
సిఇ/సివిల్/హైడెల్/జిఎస్: ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా **"01.06.2019 నుండి 31.03.2020 నుండి కాలానికి విద్యుత్ సౌధా, గుండాల, విజయవాడ వద్ద ఎపిజెన్‌కో ప్రాంగణాల కొరకు మెకనైజ్డ్ హౌస్‌కీపింగ్ పని ఔట్‌సోర్సింగ్" కొరకు ఎపిజెన్‌కో వారు టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు".** కాంట్రాక్ట్ అంచనా విలువ (ఇ.సి.వి): **రూ.41,04,481/-** (కేవలం నలభై ఒక లక్షల నాలుగువేల నాలుగువందలు మరియు ఎనభై ఒక రూపాయాలు) షెడ్యూల్ సమయం మరియు తేది: **02.05.2019, 2.00 గం.లకు.** బిడ్‌ల దాఖలకు ముగింపు తేది & సమయం: **16.05.2019, 3.00గం.లు.**
తదుపరి వివరాలకు **https://tender.apeprocurement.gov.in** లేదా ఎపిజెన్‌కో వెబ్‌సైట్ ద్వారా **www.apgenco.gov.in** వెబ్‌సైట్ చూడండి

లారీ ఇసుక రూ.30 వేలు

అమ్మేవారికే ఉచితం • ఇళ్ల నిర్మాణదారులపై భారం

సిండికేట్‌గా దోపిడీ • నిలుస్తున్న భవన నిర్మాణాలు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో/కడప ప్రతినిధి

ఉచితంగా ఇసుక ఇస్తాం, ఇళ్లు నిర్మించుకోమన్న ప్రభుత్వం.. అమ్మిన వారికి ఉచితం చేసిందే తప్ప కొన్నవాడికి మాత్రం అమాంతం ధరను పెంచేసింది. నదులు, గెడ్డల్లో ఇసుకను తవ్వుకునేందుకు గతంలో మైనింగ్‌కు క్యూబిక్ మీటర్‌కు ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించి ఇసుకను తీసుకెళ్లేవారు. అప్పుడు ఇసుక లారీ లోడు ధర విశాఖపట్నంలో రూ. 18వేలు వరకూ ఉండేది. చంద్రబాబు ఉచిత ఇసుక అని ప్రకటించి ఇసుక మాఫియాకు మేలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. ఉచితమన్న తరువాత మైనింగ్‌కు ఇసుక మాఫియా ఒక్క రూపాయీ చెల్లించడం లేదు. దీంతో ఒక పక్క విజిలెన్స్... మరో పక్క మైనింగ్ అధికారులతో పాటు పోలీసులు కూడా ఇసుక రవాణాపై దాడులు చేస్తున్నారు. దీన్నే సాకుగా చూపి ఇసుక మాఫియా అంతా ఒక సిండికేట్‌గా మారి ధరలను విపరీతంగా పెంచేస్తోంది. అక్కడ ప్రభుత్వ శాఖలకు చెల్లించిన అపరాధ రుసుంకు రెండొంతులు అదనంగా వినియోగదారుడి నుంచి ఈ మాఫియా వసూలు చేసేస్తోంది. ఫలితంగా ఇసుక కొనాలంటేనే వినియోగదారుడు బెంబేలెత్తుతున్నాడు. దీంతో భవన నిర్మాణాలు ఎక్కడికక్కడ ఆగిపోతున్నాయి.

క్రెడాయి లెక్కలు ప్రకారం విశాఖపట్నంలో రోజుకు 250 నుంచి 300 లారీల వరకూ ఇసుక అవసరమవుతోంది. గతేడాది విశాఖపట్నంలో లారీ ఇసుక ధర రూ. 25వేలు ఉండేది. అదే ఇసుక ధర ఇప్పుడు అవసరాన్ని బట్టి రూ.30వేల నుంచి 35 వేలు వరకూ పెరిగింది. ఉచితం అన్న తరువాత ఒకపక్క విజిలెన్స్ మరోపక్క మైనింగ్ అధికారులతో పాటు పోలీసులు కూడా ఇసుక రవాణాపై దాడులు చేపడుతున్నారు. దీన్ని సాకుగా చూపి ఇసుక మాఫియా అంతా ఒక సిండికేట్‌గా మారి ధరలను విపరీతంగా పెంచేస్తోంది. ఈ ధర స్థిరంగా ఉండటం లేదని వినియోగదారులు చెబుతున్నారు. ఒక్కోరోజు ఒక్కోలా ధరలుంటున్నాయని, ఫలితంగా నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామని వాపోతున్నారు. ధరలు పెరగడం వల్ల విశాఖపట్నంలో ప్రస్తుతం 80 నుంచి 100 భవనాల నిర్మాణాలు నిలిచిపోయినట్లు నిపుణులు చెపుతున్నారు. ధరల నియంత్రణపై గతంలో ఒక కమిటీ వేసినా ఫలితం లేకపోయిందని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ధరలను నియంత్రించి ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

విశాఖలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాలు

కడప జిల్లాలోని పెన్నా, పాపాఘ్ని, కుందూ, చెయ్యేరు నదీతీరాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. రాష్ట్రప్రభుత్వం మూడేళ్ల కింద తీసుకొచ్చిన ఇసుక పాలసీని ఆసరా చేసుకుని పలుకుబడి కలిగిన అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు పొరుగు రాష్ట్రాలకు చెందిన చెన్నై, బెంగళూరు, తదితర నగరాలకు ఇసుకను రవాణా చేసి కోట్లాది రూపాయలను భారీగా సొమ్ము చేసుకున్న విషయం విధితమే. జిల్లాలో 12 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వీటి నుంచి జిల్లాలో 1,71,020 లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక లభిస్తోంది. ట్రాన్స్‌పోర్టేషన్ వ్యయాన్ని బట్టి ఒక్క ట్రాక్టర్ రూ.2000 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నారు. ఈలెక్కన జిల్లాలోని 12 ఇసుక రీచ్‌ల ద్వారా రోజుకు సుమారు రూ.కోటికిపైనే దోపిడీ సాగుతున్నట్లు అంచనా.

ఇసుక ధరలు తగ్గించాలి

ఇసుక ధరల్ని చూస్తే భయమేస్తోంది. తమ గ్రామానికి అతిసమీపంలోనే పెన్నా నది వెళ్తున్నా ఇసుక దొరకడం దుర్లభంగా మారింది. ఎద్దులబండి రూ.700 మొదలుకుని, ట్రాక్టర్ రూ.2000, కడపకైతే రూ.3,700 వరకు చెల్లించాలనే ధరలను వింటేనే భయపడాల్సి వస్తోంది.

ఎం.వెంకటసుబ్బయ్య, గృహనిర్మాణదారు, కడప

ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు

ఇసుక ధరలను ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. గత నెల లారీ లోడు రూ.25వేలు అన్నారు. ఈ నెల ఎన్నికల ముందు ఇసుక అడిగితే రూ.30వేలు చెప్పారు. ఒక లోడు దగ్గరే రూ.5వేలు పెరిగిపోతే ఇంటి నిర్మాణం ఎలా చేస్తాం. అందుకే నిర్మాణం ఆపేయాలనుకుంటున్నాను. ఇసుక ధర తగ్గిన తరువాతే నిర్మాణం మొదలుపెడదామనుకుం టున్నాను. ఇసుకతోపాటు సిమెంట్, ఇనుము ధర కూడా పెరిగిపోవడంతో మరింత భారం పడుతుంది.

– ఎస్.దుర్గారాజు, విశాఖపట్నం.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 40 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Audited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and year ended March 31, 2019 prepared in compliance with Indian Accounting Standards.

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Year ended	Year ended
		31-Mar-19	31-Dec-18	31-Mar-18	31-Mar-19	31-Mar-18
1	Total revenue from operations	6,351.61	5,294.57	5,602.40	22,919.16	20,690.03
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	525.69	227.68	640.88	1,197.52	2,374.16
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	525.69	227.68	640.88	1,197.52	2,374.16
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	431.79	178.17	450.80	937.64	1,676.10
5	Total Comprehensive Income for the period	441.08	202.61	454.04	900.90	1,676.30
6	Equity Share Capital	1,064.37	1,064.37	1,060.30	1,064.37	1,060.30
7	Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet				14,519.70	13,766.09
8	Earnings Per Share (of ₹ 10/- each)					
	1. Basic : ₹ *	4.07	1.67	4.26	8.83	15.83
	2. Diluted : ₹ *	4.05	1.67	4.24	8.80	15.76

* Not annualised for quarter ended

Notes:

1. Additional information on Audited standalone financial results for the quarter and year ended March 31, 2019

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Year ended	Year ended
		31-Mar-19	31-Dec-18	31-Mar-18	31-Mar-19	31-Mar-18
1	Total revenue from operations	6,176.37	5,127.76	5,465.47	22,361.48	20,392.88
2	Profit before tax	544.48	222.05	632.04	1,212.19	2,409.07
3	Profit after tax	439.48	174.82	463.52	949.94	1,731.39
4	Total Comprehensive Income for the period	448.95	196.13	467.67	919.24	1,731.57

2. The above is an extract of the detailed format of Quarterly/Year ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Year ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The Government of India introduced the Goods and Services Tax (GST) with effect from July 01, 2017. Accordingly, revenue from operations are presented net of taxes and duties, on implementation of Goods and Services Tax Act. Revenue from operations for the year ended March 31, 2018 included Excise duty upto June 30, 2017 which is now subsumed in GST.
4. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on May 02, 2019.
5. The Board of Directors, at their meeting held on May 02, 2019, recommended a dividend of ₹ 1.50/- per share, subject to the approval of shareholders.

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : May 02, 2019

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer